


అసలీ కాలప్పొలిటీషియన్‌లకి ఐకమత్యపు విలవ తెలీలేదండీ వదినా ఒక్క ఘడీసేపు ఒక్క మాటమీద నిలబడ్రు. చెరువ్నీటిమీద చిళ్ళపెంకులా అలా అలా మాటలమీద జరుక్కుంటూ పోతారు. అందికే గవర్న మెంట్లిలా అఘోరిస్తున్నాయి. సృష్టిలో ప్రతివక్కటీన్నీ ఉద్ఘోషించేది ఏవిటి? అయికమత్యం కావాలోయ్ నవ లాయా అని. రూపాయికాసు చూడండి. అందులో పద హారణాలూ కలిసిఉంటేనే వాటిసత్తా. అలా గుంభనగా కూడబలుక్కు నిలబడతాయి. ఏదీ ఆ రూపాయి నోహారు మార్చి చూడండి. ఆర్జించిననాడు హారీమనగానే వాడి

సంతంతా తలకాస్తా డచుకుపం తలోదారినా పోయినట్టు చక్కాపోతాయి. అణాకాసులు సెనగపప్పులా చెల్లు బడయిపోతాయి. అలాగే మాటవరసకి చెబుతున్నానన్నమండీ. యగ్జాంపుల్‌గా యవర్నో ఎందుకు గిరీశం అండ్ బుచ్చమ్మలనే తీసుకుచూడండి. వారిద్దరిమాట యాకమై వారు కలసి నిలబడితే లోకం, సంఘం, ఛాందసప్పెద్దలూ వారిని తేరి చూడగలరా? యంతమాత్రం చూడలేరు. సంఘీభావం లేకపోతే యామవుతుంది ? ఓ మంచిరోచ్చూచి అబ్బీ గిరీశం నువ్వివాహ నడు అని నన్ను పొమ్మంటారు. బుచ్చమ్మ దన్ను లేని గిరీశం నిర్బలుడై, నిస్తేజుడై, రోగియై, విరాగియై చిక్కి సగమై తరవాత చచ్చిపోతాడు. అయ్యో సద్బ్రాహ్మడిన్నం పీశానే అని దుఃఖించడంతప్ప రొండో పనుండదు మీకు....

రా వెంకటేశం రా. వేళకొచ్చావు. యూనిటీమీద లెక్చరిస్తున్నాను. విని బాగుపడు. రేప్పిక్చర్ తీసినపుడిదంతా అందులో గుప్పించెయ్యాలి. అసల్నన్నడిగితే ఈ అయికమత్యమ్మీద సినిమావాళ్ళకున్న గురిలో నూరోవంతు మనందరికీ వుంటే దేశం ఎప్పుడో బాగుపడేదోయ్, వాళ్ళన్చూచి బుద్ధి తెచ్చుకోవాలి మనమంతా. వాళ్ళు చూడు. అందరూ ఎల్లప్పుడూ ఒకటేకథని సినిమా తీస్తారు. యాడాది కెన్నిపిక్చర్లు చూస్తావు. ఎక్కడేనా ఒహదానికీ ఒహదానికీ ఒక్క అడుగులోనైనా తేడా వుందా చెప్పు. ఎందుకుంటుంది. ఉండదు. వాళ్ళు బాగుపడే లక్షణం ఉన్నవాళ్ళు. వాళ్ళకి అయికమత్యం విలవ

తెలుసు. యునైటెడ్ వుయ్ స్టాండ్—అనగా మేమంతా ఈ విషయాల్లో కలిసి కట్టుగా ఉంటాం, ఒకటేకథ తీస్తాం, ఒక్కలాగే తీస్తాం: డివైడెడ్ వుయ్ ఫాల్. అనగా అలా చేయక తలావకకథా తీసుకుని తలావకదారినా సినిమాలు తీసినట్లయితే—వుయ్ ఫాల్—అనగా మేమంతా కూలి పోతాము అని వాళ్ళ నమ్మిక. దట్ మైడియర్ వెంకటేశం ఈజ్ 'ఇన్‌షార్ట్' ది సీక్రెట్ ఆఫ్ దెయ్‌ర్ సక్సెస్.

వక్క కథలోనేకాదు అన్నిటా వాళ్ళకి ఒకటే ఐక మత్యంమీద గురివుంది. వాళ్ళకి దొరికినవి ఒకటేరకం పాత్రలు. అందరికీ ఆవక్కటేరకం పాత్రలుంటాయి. అన్ని పిచ్చర్లలోను. అవి వక్కటేరకం విగ్గులు (వకటేరకమే) పెట్టుకుంటాయి. ఒకటేరకం దుస్తులు ధరిస్తాయి. వకటేరకం డైలాగుల్లో, పాటల్లో ఏడుస్తాయి, ఏడిపిస్తాయి, నవ్వుతాయి, నవ్విస్తాయి, నవ్వులపాలవుతాయి. వక్కటేరకంగా పుడ తాయి, పెరుగుతాయి, గిడుతాయి. అన్ని పెళ్ళా లనూ వకటే కిటికీ చిలుల్లోంచి, వకటేరకం పాటులో చూసి వకటేరకంగా అపోహపడతాయి. వకటేరకం అవు ట్డోరులో (మహాబలిపురం, పూనమల్లి హైరోడ్డు) తిరుగు తాయి. తరవాత వకటేరకం కారుకిందపడి, వక్కటేరకం దెబ్బ (పలాస్త్రీమార్కు) తగిలించుకుంటాయి. చివార్కి అన్ని పాత్రలూ కలిసి వకటేరకంగా గ్రూపుఫోటో తీయించు కుంటాయి—మూడోరీల్లో పోర్షన్ పోగొట్టుకున్న పెళమాళ్ళు (బహువచనంస్మీ) వినా.

మర్యాజకు మాత్రం? వాళ్ళి మధ్య యూనియన్ గూడా పెట్టార, ఐకమత్యంలో మెలగీ, తమంలోతా మేగాదు డిస్ట్రిబ్యూటర్ ప్రొడ్యూసర్లతో గూడా—అందరూ ఒకటే రకం పాటల్ని ఒకటోరకంగా కాపీకొట్టడంలో ఘనవిజయం సాధిస్తున్నారు. పొడుగుచూడు. ఒక్కడుగు తభావతు రానీరుగద.

వేయేల వెంకటేశం ఒక్క హెడ్డింగు మినహా మన సినిమాలలో మిగతావన్నీ ఒహటేవిధంగా ఉంటాయి. అందికే 'వాటీజినె నేమ'న్నాడు షేక్స్పియరు. పేరులో ఏవుంది.... ఏరోజీజెరోజీజెరోజ్ అందో సీమదొరసాని ఇంకేవనాలో తెలీక. అలాగే మన సినిమాలూనూ.

ఫలం చెడ్డా విధం దక్కాలన్న పట్టుదల దక్కించుకునే అయికమత్యవున్నూ మనవారిసొత్తు. అందికే బలవత్తరమైన ప్రజాభిప్రాయంగానీ, తీవ్రమైన విమర్శలు రానీ వాళ్ళు చెక్కుచెదరకుండా నిలబడి ఉన్నారు. విమర్శలు చేసేవాళ్లట్టి వెధవాయిలనుకో. గిట్టనివాళ్లు. ఓర్వలేనివాళ్లు. ప్రజలు పాపం ఉట్టిగొర్రెలుమందలుగదా వాళ్ళేమిఅన్ను అనుకోరు. "ఇహనీ సినిమా ఇప్పట్లో బాగుపడదు. దీన్నేం జేసీ లాభంలేదు" అన్న నిస్పృహాకొద్దీ వదిలేశారని గిట్టని వాళ్లంటారేగాని అది వుట్టి భ్రమ అని—మా అనగా సినిమావాళ్ళ—నమ్మిక.

అందువల్లనే మేమిటుపైనుంచి ఈ గిట్టని వాళ్ల నెత్తినో మొట్టికాయ వేసి, ఆ విమర్శలేవో మేవే అఘోరిస్తామని చెప్పదలుచుకున్నాం. సుబ్భరంగా మా పిక్చర్లని

మేమే మెచ్చుకుంటూ పత్రికా విమర్శలు రాసిపారేసి అచ్చు కొట్టించేస్తాం. సీమదొర్లలాగే చేస్తారు నీకు తెల్సో లేదో. కుంపిణీవాడే తన తాజాపిచ్చరుమీద విమర్శ రాసేయించి, అందులో నిజాయితీకి రెండు చవాకులు కి— అబద్ధం, ఆపాటి లోపాలుకూడా వుండవుగాని జనం వేడ్చిపోతారని లోపాలున్నట్టభినయించడమన్నమాట — అచ్చు కొట్టి పంచిపెట్టేస్తాడు.

అవి ప్రజగాడు చదవడంటావా? లవుడుస్పీకర్లమీద చెవులు హోరెత్తిపోయేలా చదివేస్తాం. వూరూరా అహోరాత్రాలూ టముకేయించేస్తాం.... అప్పటికీ జనం సమ్మక హాలువేపు రాపోతే, మేమే టిక్కెట్లు కొనేసుకెళ్ళి పురో మారు చూస్చుకొక్కవస్తాం. బాగుందండోయ్ అని పొరుగువాడికి చెప్పి పోరుపెడతాం. మేమెరిగిన మినిష్టర్లచేత ఒపినియన్ను ఇప్పించి ఆశపెడతాం. అసలిందాకా రాదులే. మన వాళ్ళట్టి గొర్రెలమందలు. వాళ్ళకీ తభావతులన్నీ తెలిస్తాయా యేమిటి.

సో మై డియర్ వెంకటేశం. నేను ప్రొడక్షన్ కేగాక రిలీజుకీ, పబ్లిసిటీకీ, అనుకూల విమర్శకీ, జనానికీ కూడా ఏర్పాట్లు చేసేశాను. నీదీ మీ సిస్టర్‌దీ మాత్రమే ఆలిసెం. రిమెంబర్. యునైటెడ్ వుయ్ ఫాల్. మనమంతా కలిసికట్టుగా ఇందులో పడదాం; డివైడెడ్, వుయ్ స్టాండ్ — పడిలేచాక, విడివిడిగా నిలబడదాం — నా అంత గొప్ప వాణ్ని నేనేస్మిఅని.